PRAJASAKTI Regd.No.APTEL /2005 /15054

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Rajahmundry,Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 21 సంచిక : 240 | రాజమహేంద్రవరం, శనివారం 13 జూన్ 2026 | 8 పేజీలు వెల : 5.50

Vol No | Rajahmundry Saturday 13 June 2026 | RS

ప్రైవేటీకరణ ప్రకటనతోనే విశాఖ ఉక్కుకు కష్టాలు

- రూ.900 కోట్ల నికర లాభం నుంచి నష్టాల్లోకి
- నాడు వేల కోట్ల డివిడెండ్లు.. నేడు కష్టాల సుడిగుండం
- 'కూటమి' పాలనలో తారాస్థాయికి చేరిన ప్రమాదాలు

2

ఉత్కంఠ పోరులో కొరియా గెలుపు

- దక్షిణాఫ్రికాపై మెక్సికో బోణీ
- తొలి మ్యాచ్ లో ముగ్గురికి రెడ్ కార్డులు

8

మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధం

- ప్రధాని మోడీ చేయూతను మరవలేం
- గొడ్డలి పార్టీది పాయిజన్ పాలిటిక్స్
- 'విజయోత్సవ సభ`లో చంద్రబాబు, పవన్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

''కూటమి మేనిఫెస్టో అమలుపై చర్చించడానికి తనతో పాటు, కూటమిలోని ప్రతి కార్యకర్తా సిద్ధమే` అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజల నమ్మకాన్ని పొందామని.. నిలబెట్టుకుంటామని చెప్పారు. కేంద్రం సాయాన్ని, ప్రధాని మోడీ చేయూతను మరువలేమన్నారు. 'రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన`పై విజయోత్సవ సభ తిరుపతి రూరల్ దామినేడులో శుక్రవారం జరిగింది. తొలుత చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, మంత్రి నారా లోకేష్ సహచర మంత్రులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మూడు పార్టీల నాయకులు చేతులు పట్టుకుని నిలబడి 'కలిసి నడుస్తాం` అని ప్రకటించారు. రెండేళ్లలో జరిగిన అభివృద్ధిపై ఐదు నిమిషాల పాటు డాక్యుమెంట్ రూపంలో వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా తాను ప్రారంభించిన స్టార్టప్ ను తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లికి చెందిన ఉష వివరించారు. 'ప్రకృతి సేద్యం, అన్నదాత సుఖీభవ' లబ్ధిని రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం గ్రామానికి చెందిన చంద్రబాబు వివరించారు. 'తల్లికి వందనం' పథకం తన ఐదుగురు పిల్లలకు ఏ విధంగా ఉపయోగపడిందో నంద్యాల జిల్లా పులిచర్ల నాగమ్మ తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. పాజిటివ్ పాలిటెక్స్ తో కూటమి ప్రభుత్వం ముందుకు పోతుంటే.. పాయిజన్ పాలిటిక్స్ తో గొడ్డలి పార్టీ ఉందన్నారు. ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా కాకుండా బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని స్పష్టం చేశారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్, రామ్మోహన్ నాయుడు

ప్రజాప్రతినిధులు శాశ్వతంగా ఉండాలనుకుంటే ఎంపి, ఎమ్మెల్యేలు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలన్నారు. అధికారులైనా, కార్యకర్తలైనా తప్పుచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు పెత్తందారులుగా కాకుండా, ప్రజా సేవకులుగా మెలగాలని సూచించారు. 2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు రాష్ట్రం అవకాశాల్ని పోగొట్టుకుందని, విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ ముందుకు వేస్తున్నామని చెప్పారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి మోడీ ఆక్సిజన్ అందించారన్నారు. ప్రజల సేవకు పునరంకితమయి రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. రాయలసీమ అభివృద్ధిలో భాగంగా హంద్రీనీవాను కుప్పానికి తీసుకొచ్చామని, భవిష్యత్‌లో కల్యాణిడ్యాంకు కృష్ణాజలాలను తీసుకొచ్చి శ్రీశైలం మల్లన్నను తిరుమల వెంకన్నతో కలుపుతామన్నారు. రాయలసీమ ప్రాంతంలోని వివిధ ఖనిజాల ద్వారా వేర్వేరు పరిశ్రమలు వస్తాయన్నారు. విశాఖకు గూగుల్, కాగ్నిజెంట్, టిసిఎస్ వంటి ఐటీ కంపెనీలు వస్తే, అమరావతికి క్వాంటం వ్యాలీ వస్తోందన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, మన రాష్ట్రం పురోగతి సాధించాలి, మన యువతకు ఉద్యోగాలు రావాలన్నదే తమ లక్ష్యమన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, తొలిసారి ట్రూ డౌన్ చేసి ఛార్జీలు తగ్గించామని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ కల్పిస్తారన్న నమ్మకం కేంద్రంపై ఉందన్నారు. 2047 స్వర్ణాంధ్ర దిశగా ఏపీ ముందుకు వెళ్తుంటే గొడ్డలి పార్టీ వెనక్కు లాగే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. గొడ్డలి పార్టీ ఫేక్ న్యూస్ తో విష ప్రచారాలు చేస్తోందన్నారు.

ప్రజల తీర్పుతో రాష్ట్రానికి కొత్త దిశ : పవన్ కల్యాణ్

ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజలు తమ తీర్పు ద్వారా బలంగా మాట్లాడినప్పుడు అది కేవలం

7వ పేజీలో

రాజ్యసభకు 24 మంది ఏకగ్రీవంగా ఎన్నిక

- మూడు స్థానాలకు పోటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభ ఎన్నికలకు దేశవ్యాప్తంగా మొత్తం 27 స్థానాలకు ఎన్నిక జరగగా, అందులో 24 మంది అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. వీరిలో 19 మంది బిజెపి (ఎన్‌డిఎ) అభ్యర్థులుకాగా, మిగతా ఐదుగురు కాంగ్రెస్ నుంచి గెలిచారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గెలవగా, కాంగ్రెస్ నుంచి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాల తరువాత రాజ్యసభలో ఎన్‌డిఎ-3, కాంగ్రెస్-1 సీటు పెంచుకున్నాయి. ఎపిలో వైసిపి 3 రాజ్యసభ స్థానాల్ని, ఒరిస్సాకు చెందిన బిజెడి కూడా ఒక సీటును కోల్పోయాయి. ఎపి నుంచి టిడిపి-3, జనసేన-1 స్థానాలు దక్కించుకున్నాయి. గుజరాత్ నుంచి నాలుగు స్థానాలు బిజెపికే దక్కాయి. కర్ణాటకలో ఒక స్థానం ఎన్‌డిఎకు, మూడు స్థానాలు కాంగ్రెస్ గెలిచాయి. మధ్యప్రదేశ్-3, రాజస్తాన్-2, ఒరిస్సా-1, మణిపూర్-1, అరుణాచల్ ప్రదేశ్-1, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ గెలుచుకోగా, రాజస్తాన్-1, తమిళనాడు-1 సీట్లను కాంగ్రెస్‌కు గెలుచుకుంది.

మేఘాలయ నుంచి జేమ్స్ కె సంగ్మా (ఎన్‌పిపి), మహారాష్ట్ర నుంచి రాజేంద్ర జైన్ (ఎన్‌సిపి)లు దక్కాయి. ఇప్పుడు అందరి దృష్టి జార్ఖాండ్, మిజోరం రాజ్యసభ ఎన్నికలపైనే ఉంది. జార్ఖాండ్‌లో రెండు రాజ్యసభ సీట్లు ఉండగా, ముగ్గురు పోటీలో ఉన్నారు. మిజోరంలో ఒక రాజ్యసభ సీటు ఉండగా, జడ్‌పిఎం ప్రతినిధి కె.లామ్‌ట్‌లాంగ్ కిమా, ఎంఎన్‌ఎఫ్ నేత జోథాన్‌సంగి హ్మార్ ఎన్నికల బరిలో ఉన్నారు.

ప్రయివేటుకు లాభాలు.. ఆర్‌టిసికి భారాలు

- లీజుకు రూ.1500 కోట్ల విలువైన ఐదు డిపోలు

3

జవాబుదారీతనమేది?

ముగ్గురు భారత నావికుల హత్యను ఖండించిన సిపిఎం

న్యూఢిల్లీ : గల్ఫ్ ప్రాంతంలోని చమురు ట్యాంకర్ ఎంటి సెటిబెల్లొపై జరిగిన దాడిలో ముగ్గురు భారత నావికులు మరణించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. పశ్చిమాసియాలో అమెరికా సామ్రాజ్యవాదం నిర్లక్ష్యపూరితంగా, దూకుడుగా పాల్పడుతున్న సైనిక చర్యల పర్యవసానాల వల్లనే ఈ విషాదకర సంఘటన జరిగిందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా సామ్రాజ్యవాద ధోరణి పశ్చిమాసియాను అస్థిరపరుస్తూ, అంతర్జాతీయ శాంతికి ముప్పుగా మారిందని, అమాయకులైన పౌరులు, కార్మికుల ప్రాణాలకు ప్రమాదకరంగా పరిణమించిందని పేర్కొంది. మరణించిన భారత నావికులైన ఆదిత్య శర్మ, శివానంద్ చౌరాసియా, పట్నాల సురేష్‌లు పౌర నావికులు, వారి విధులను నిర్వరిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వారు సైనికులు కాదు, వారికి ఎలాంటి సైనిక లేదా భౌగోళిక, రాజకీయ ఘర్షణల్లో ఎటువంటి పాత్ర లేదని తెలిపింది. బాధిత కుటుంబాలకు సిపిఎం సంతాపాన్ని తెలియచేసింది. సైన్యం పాల్పడే దుస్సాహస చర్యలకు, భౌగోళిక, రాజకీయ అధికార పోరాటాలకు బాధితులుగా మారుతున్న నావికులు, సముద్ర జలాల కార్మికులు, సిబ్బందికి పొలిట్ బ్యూరో సంఘీభావాన్ని ప్రకటించింది. సిఐటియు అనుబంధ సంఘమైన ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా నుండి అందిన సమాచారం ప్రకారం, హర్ముజ్ జలసంధికి సమీపంలో పయనిస్తుండగా, పెద్ద సంఖ్యలో భారత సిబ్బంది వున్న ఎంటి సెటిబెల్లొపై దాడి జరిగింది. ఈ ప్రాంతంలోని వాణిజ్య నౌకలపై జరిగిన ఇతర సంఘటనల తర్వాత ఈ దాడి జరిగింది. ఇది, పౌర నౌకాయానానికి పెరుగుతున్న అభద్రతా భావాన్ని తెలియచేస్తోందని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనపై మౌనం పాటించడం సిగ్గుచేటని, ఈ దాడికి పాల్పడిన వారిని స్పష్టంగా గుర్తించడానికి, బాధ్యులైన వారి చర్యలను ఖండించడానికి తిరస్కరించడాన్ని సిపిఎం తీవ్రంగా గర్హించింది. ఈ దాడిని భారత ప్రభుత్వం ఖండించాలని సిపిఎం డిమాండ్ చేసింది. భారత పౌరుల మృతికి జవాబుదారీ కావాలని కోరింది. ఘర్షణలు

చెలరేగుతున్న ప్రాంతాల్లో పనిచేస్తున్న భారత నావికుల భద్రత, రక్షణకు హామీ కల్పిస్తూ అవసరమైన అన్ని దౌత్య చర్యలు చేపట్టాలని కోరింది.

అమెరికా దౌత్యవేత్తకు భారత్ సమన్లు

గల్ఫ్ ప్రాంతంలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకలపై అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న మరో వాణిజ్య నౌకపై అమెరికా దళాలు దాడి చేశాయి. ఈ నేపథ్యంలో, రెండోసారి అమెరికా దౌత్యవేత్త జసన్ మీక్స్‌కు భారత విదేశాంగ శాఖ శుక్రవారం సమన్లు జారీ చేసింది. నాలుగు రోజుల వ్యవధిలో భారత సిబ్బంది ఉన్న నౌకలపై మూడు సార్లు దాడులు చేసింది. ఈ ఘటనపై భారత్, అమెరికా దౌత్యవేత్త జాసన్ మీక్స్‌ను పిలిపించి చర్చించినట్లు తెలుస్తోంది. వరసగా జరుగుతున్న దాడులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలా ఉంటే గల్ఫ్, హార్ముజ్ జలసంధి, సమీప సముద్ర ప్రాంతాల్లో పనిచేస్తున్న దాదాపు 18 వేల మంది భారతీయ సిబ్బందికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డిజిఎస్) భద్రతా హెచ్చరికలు జారీ చేసింది. వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ప్రస్తుతం హర్ముజ్ జలసంధికి సమీపంలో ప్రయాణిస్తున్న 13 భారత జెండా కలిగిన నౌకల్లో 622 మంది భారతీయ నావికులు ఉన్నారు. అంతేకాకుండా గల్ఫ్ ప్రాంతంలో వందలాది విదేశీ జెండాలు కలిగిన నౌకల్లో దాదాపు 18 వేల మంది భారతీయులు విధులు నిర్వహిస్తున్నారు.

కళాశాల సిబ్బందిపై మాజీ ప్రిన్సిపల్, కుమారుడు దాడి

- ఒకరు మృతి
- పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి-చీరాల (బాపట్ల జిల్లా)

కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ల మధ్య పదవుల కోసం ఏర్పడిన వివాదం హత్యకు దారితీసింది. కమిటీ సభ్యులపైనే మాజీ ప్రిన్సిపల్, అతని కుమారుడు దాడి చేయడంతో ఒకరు మరణించారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన చీరాల మండలం ఈపురపాలెం గ్రామంలోని కొమ్మనబోయిన బ్రహ్మనాయుడు ఐటిఐ కళాశాలలో శుక్రవారం జరిగింది. కళాశాల కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత ప్రిన్సిపల్‌గా ఉన్న సత్తార్... కళాశాలకు ఎవ్వరినీ రానివ్వకపోవడంతో కమిటీ సభ్యులు కోర్టును ఆశ్రయించారు. 2025లో కళాశాల కమిటీ ఎన్నికలు మరలా నిర్వహించాలని కోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో ఆ మేరకు నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. కళాశాల కమిటీలో మొత్తం 11 మంది సభ్యులు ఉండగా గతంలో ఒకరు చనిపోవటంతో పది మంది సభ్యులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎనిమిది మంది ఒక గ్రూపుగా, పాత ప్రిన్సిపల్ గా ఉన్న సత్తార్, అతని భార్య ఇరువురు ఒక గ్రూపుగా ఉండటంతో మెజారిటీ నిర్ణయం మేరకు నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అందులో కళాశాల కరస్పాండెంట్ గా బీరయ్యను, ప్రిన్సిపల్ గా శేషయ్యను, ప్రెసిడెంట్ గా ధనరాజు మౌళిని నూతన కమిటీ ఎన్నుకుంది. అప్పటి నుంచి ప్రిన్సిపల్ పదవి కోసం సత్తార్ కమిటీ సభ్యులతో గొడవ పడుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కళాశాల జరుగుతున్న సమయంలోనే విద్యార్థుల సమక్షంలోనే కరస్పాండెంట్ బీరయ్య పై సత్తార్, అతని కుమారుడు జిలానీ కత్తితో దాడి చేశారు. తప్పించేందుకు ప్రయత్నించిన కమిటీ సభ్యుడు షేక్ హుస్సేన్ పై (60) దాడి చేశారు.

మృతుడు షేక్ హుస్సేన్ (ఫైల్)

ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన హుస్సేన్ ఏరియా వైద్యశాలకు తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కరస్పాండెంట్ బీరయ్యకు తీవ్రగా యాలు కావడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి.. వైద్యం అందించారు. అతని పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో వైద్యులు గుంటూరు వైద్యశాలకు తరలించారు. తండ్రీకొడు కులను కమిటీ సభ్యులు పోలీసులకు అప్పగించారు.

డిఎస్‌సి స్పోర్ట్స్ కోటా నియామకాలపై

న్యాయ విచారణ జరిపించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిఎస్‌సిలో స్పోర్ట్స్ కోటా నియామకాలపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వీరి సర్టిఫికెట్‌లను బహిరంగపర్చాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్పోర్ట్స్ కోటా ఎంపికకు రూపొందించిన జిఓలు, వాటి అమలు తీరుపై విద్యాశాఖ మంత్రి స్పందించాలని కోరారు. విడివిడిగా జరగాల్సిన డిఎస్‌సి ప్రశ్నాపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ ఒకే డైరెక్టర్‌కు ఎందుకు అప్పగించారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ప్రభుత్వాధికారులు వివరణ ఇచ్చిన ప్రతిసారీ మరికొన్ని సందేహాలు తలెత్తుతున్నాయని, అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో పాల్గొన్న క్రీడాకారుల్లో కొద్దిమంది స్పోర్ట్స్ కోటాకు ఎంపిక కాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. డిఎస్‌సి ఉద్యోగ నియామకాలలో అక్రమాలకు తావు లేకుండా, పారదర్శకంగా జరిపేందుకు న్యాయ విచారణకు ఆదేశించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

'ఉక్కు'లో కార్మికుల భద్రతకు హామీ ఇవ్వాలి

- మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం చెల్లించాలి
- స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ధర్నా

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల ఎస్ఎంఎస్ విభాగంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున నష్టపరిహారం, గాయపడిన వారికి రూ.50 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, కర్మాగారంలో కార్మికుల భద్రతకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట ధర్నా చేశారు. తొలుత ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు ఎస్ఎంఎస్ విభాగంలో నివాళులర్పించారు. ధర్నానుద్దేశించి సిఐటియు గౌరవాధ్యక్షులు ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ... ఎస్ఎంఎస్ ప్రమాదం సాధారణమైనది కాదని, కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాల దుష్ఫలితమేనని విమర్శించారు. నాణ్యమైన ముడి పదార్థాల కొనుగోలు, భద్రతా ప్రమాణాలు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌ఒపి) అమలును నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ ఘటన చోటుచేసుకుందని తెలిపారు. గడిచిన 35 ఏళ్లుగా అమలులో ఉన్న భద్రతా విధానాలను పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. నాసిరకం ముడి సరుకుల కొనుగోళ్లపై

ధర్నా చేస్తున్న స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు

సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు పలుమార్లు యాజమాన్యం, ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ... ప్రతి ప్రమాదం తర్వాత విచారణ కమిటీలు వేయడం తప్ప ఇప్పటి వరకు బాధ్యులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. విచారణ కమిటీ నిష్పక్షపాతంగా పనిచేసి కార్మికులు, అధికారులు, కార్మిక ప్రతినిధుల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా, ఎల్‌జి పాలిమర్స్ వంటి ఘటనల్లో మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందించగా, స్టీల్ ప్లాంట్ కార్మికులకు రూ.25 లక్షలు మాత్రమే ప్రకటించడం అన్యాయమని అన్నారు. యూనియన్ అధ్యక్షులు యు.రామస్వామి మాట్లాడుతూ... అనుభవజ్ఞులైన శాశ్వత కార్మికుల సంఖ్య తగ్గించడం, కాంట్రాక్టు కార్మికులను తొలగించడం, స్పేర్ పార్ట్స్ కొరత, మెయింటెనెన్స్ పనుల్లో నిర్లక్ష్యం వంటి అంశాలు భద్రతా సమస్యలకు దారితీస్తున్నాయని విమర్శించారు. ఉద్యోగులపై పనిభారం పెరిగి, ప్రాణ, ఉద్యోగ భద్రత రెండూ ప్రశ్నార్థకంగా మారాయని అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎన్. రామారావు మాట్లాడుతూ.. యాజమాన్యం ప్రకటించిన రూ.25 లక్షల పరిహారాన్నే రాష్ట్ర ప్రభుత్వం తమదన్నట్టు ప్రకటించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వైటి.దాస్, బి.అప్పారావు, పి. శ్రీనివాసరాజు, టివికె.రాజు, బి.మహేష్, బివిఎస్.మధుసూదన్, డిఎస్‌విఎస్ శ్రీనివాస్ తదితరులతో పాటు వివిధ విభాగాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

ఆదాయం కోసం ఆరాటం

- తనిఖీలతో ఒత్తిడి పెంచుతున్న అధికారులు
- హోటళ్లు, గనులు, అపార్ట్‌మెంట్లు పైనా దాడులు
- పెరుగుతున్న ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆదాయాన్ని గణనీయంగా పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలకు తెరతీస్తోంది. పాత బకాయిల వసూళ్ళ పేరిట ఆకస్మిక దాడులకు దిగుతోంది. ఒకే నెలలో రూ.వందల కోట్లు ఆదాయం పెరిగేలా ఈ చర్యలు ఉంటున్నాయని అధికారులు కూడా అంగీకరిస్తున్నారు. భవనాలు, అపార్ట్‌మెంట్లు, గనులు, హోటళ్ళు, క్రషర్లు, డిపార్టుమెంట్ల స్టోర్లు, చిన్న పరిశ్రమలు... ఇలా వేటినీ విడిచిపెట్టకుండా తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఎలాగైనా ఖజానాకు ఆదాయాన్ని తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఖజానాకు భారీ ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో భాగంగా అన్ని రంగాలపైనా దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపారాలు చేసుకుంటున్న వారిని గుర్తించి వారి నుండి కూడా పాత బకాయిలతో సహా పన్నులు వసూలు చేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికే దాదాపు

20,391 మంది రిజిస్టర్డ్ కాని వ్యాపారులను గుర్తించినట్లు సమాచారం. త్వరలోనే వీరందరికీ నోటీసులిచ్చి బకాయిలు చెల్లించాలని స్పష్టం చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. పన్నులు చెల్లింపులకు దూరంగా ఉంటున్న రంగాలను కూడా గుర్తించి వారికి కూడా నోటీసులిచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దాదాపు 450 నిర్మాణ సంస్థలకు సంబంధించి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు నోటీసులిచ్చినట్లు అధికారులు చెప్తున్నారు. చిన్న హోటళ్లు, రెస్టారెంట్లు నిర్వహిస్తున్న వారిపైనా ప్రత్యేక దాడులు చేయాలని భావిస్తున్నారు. ఈ సంఖ్య రాష్ట్రంలో వేలల్లోనే ఉంటుందని అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే 120 రెస్టారెంట్లపై తనిఖీలు చేసి వారికి నోటీసులు కూడా జారీ చేశారు.

క్యాటరింగ్ నిర్వాహకులపై కూడా..

తనిఖీలను క్యాటరింగ్ చేసేవారిపైనా చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. పెళ్లిళ్లకు, శుభకార్యాలకు క్యాటరింగ్ విధానం ద్వారా ఆహారాన్ని సరఫరా చేసే వారిని గుర్తించి వారి వివరాలను సేకరించాలని భావిస్తున్నారు. ఇటువంటి సంస్థల సంఖ్య కూడా వేలల్లోనే ఉంటుందని అధికారులు చెబుతున్నారు. వారంతా ఎంతవరకు వ్యాపారం చేస్తున్నారు, వారి వార్షిక టర్నోవర్ ఎంత అన్నది కూడా ఆరా తీసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

గనులపై ప్రత్యేక దృష్టి

ఇక ఆదాయానికి మరో కీలకమైన గనుల రంగాన్ని కూడా విడిచిపెట్టకూడదని అధికారులు భావిస్తున్నారు. గనుల నిర్వహణ నుంచి రావాల్సిన రాయల్టీలో పెద్దయెత్తున బకాయిలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అనుమతి తీసుకుని అంతకన్నా ఎక్కువ విస్తీర్ణంలో తవ్వకాలు చేస్తున్న చేస్తున్న వారి నుంచి రూ.వేల కోట్లు గండిపడుతోందని ఆర్థిక శాఖకు సంబంధించిన ఒక అధికారి వ్యాఖ్యానించారు. అందువల్ల వారిని కూడా గుర్తించి కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు ఆయన చెప్పారు.

కాంట్రాక్టర్లపైనా ఇక కఠినంగా..

రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న అనేక ప్రాజెక్టులకు సంబంధించి కాంట్రాక్టర్లకు కూడా నోటీసులివ్వాలని నిర్ణయించారు. ప్రధానంగా జాతీయ రహదారుల నిర్మాణాలు రాజధాని అమరావతిలో జరుగుతున్న పనులు, నీటిపారుదులశాఖలో కొనసాగుతున్న పనుల్లో భాగస్వామ్యమవుతున్న కాంట్రాక్టర్లను గుర్తించి, వారు చెల్లిస్తున్న పన్నులను పరిశీలించాలని భావిస్తున్నారు.

నేడు మోస్తరు వర్షాలు

- భారత వాతావరణ కేంద్రం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నైరుతి రుతుపవనాలు వాయువ్య బంగాళాఖాతం మొత్తం, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, పశ్చిమబెంగాల్, బీహార్, అలాగే ఒడిశా, జార్ఖండ్‌లోని కొన్ని ప్రాంతాలకు మరింతగా విస్తరించినట్లు అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర కోస్తా తమిళనాడుపై ఉన్న ఉపరితల ఆవర్తనం ఇప్పుడు సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో దక్షిణ కోస్తా, దాని పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం అలాగే కొనసాగుతోందని తెలిపింది. వీటి ఫలితంగా ఉత్తర, దక్షిణ కోస్తా, యానాంలో శనివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల, భారీ వర్షాలు ఒక్రటెండు చోట్ల పడే అవకాశం ఉందని తెలిపింది. రాయలసీమ ప్రాంతంలో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ఒప్పందానికి దగ్గరగా...

- ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి
- భారతీయ నౌకలపై ఇరానే దాడి చేసింది : ట్రంప్
- ఖండించిన ఇరాన్

వాషింగ్టన్, టెహ్రాన్ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు పలికే ఒప్పందం త్వరలోనే కుదిరే అవకాశముందని ప్రకటించినప్పటికీ ఆ విషయాన్ని ఇరాన్ తోసిపుచ్చింది. అయితే చర్చలు కొనసాగుతున్నాయనీ, ఇంకా ఎలాంటి తుది నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేసింది. శుక్రవారం ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య అవగాహనా ఒప్పందం "ఎన్నడూ ఇంత దగ్గరగా లేదు" అని పేర్కొన్నారు. "తుది ఆమోదం పెండింగ్‌లో ఉన్నందున, ఒప్పందంలోని విషయాలపై ఊహాగానాలు వద్దు " అని అరగ్చి సోషల్ మీడియాలో తెలిపారు. అంతే కాదు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా అన్ని వివరాలను తగిన సమయంలో వెల్లడిస్తామని కూడా అరాగ్చి ప్రకటించారు. అయితే ఒప్పందానికి సంబంధించిన ముసాయిదా వివరాలు మీడియాకు లీక్ చేయడంప

హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం : షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రెండేళ్లలో కూటమి ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఎపిసిసి అధ్య క్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. మహిళా శక్తి, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి కీలక పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్, 24 నెలలు 24 మోసాలు' అంటూ ప్రభుత్వ పనితీరుపై విమర్శలు గుప్పించారు. ఉద్యోగాల కల్పన, మెగా డిఎస్సి, జాబ్ క్యాలెండర్ విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు సహా కీలక ప్రాజెక్టుల్లో పురోగతి కనిపించడం లేదని, రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రయివేటుకు లాభాలు.. ఆర్‌టిసికి భారాలు

- ఏజెన్సీల నుంచి వచ్చే ఆదాయం లక్షల్లో
- ఒక్కో డిపోలో ఛార్జింగ్ స్టేషన్లకే రూ.18 కోట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బస్సులు ప్రైవేటువి, నిర్వహించేది ప్రైవేటు వ్యక్తులు, లాభం తీసుకునేది వారు, నిర్వహణకు సహకరించేది ఆర్‌టిసి, ఆస్తులూ ఆర్‌టిసివే. దశాబ్దాల చరిత్ర కలిగిన ఎపిఎస్ ఆర్‌టిసి బస్సులు నడపలేదని, కొనలేదనే పేరుతో వాటి నిర్వహణనూ, ప్రైవేటు ఏజెన్సీలకు రూ.1,500 కోట్ల విలువైన ఐదు డిపోలను లీజు పేరుతో ప్రభుత్వం కట్టబెట్టేసింది. 'ఆర్‌టిసికి సొంతంగా రూ.వేల కోట్ల పెట్టుబడి పెట్టి ఎలక్ట్రిక్ బస్సులు కొనే ఆర్థిక స్తోమత లేదని, ప్రైవేట్ భాగస్వామ్యం అనివార్యమని, దానికి ప్రతిగా స్థలాలు ఇవ్వడం వ్యాపార ఒప్పందంలో భాగమే' అని ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు చెప్పడం ప్రజలను మోసం చేడయమే. ప్రైవేటు ఏజెన్సీ కోసం విజయవాడ విద్యాధరపురం డిపోలో ఏకంగా రూ.18 కోట్ల ప్రభుత్వ నిధులతో బస్సు ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తోంది.

లీజుకు రూ.1500 కోట్ల విలువైన ఐదు డిపోలు

గుంటూరు-2, నెల్లూరు-2, మంగళం డిపోల్లోనూ ఇదే తరహా సదుపాయాలు కల్పిస్తోంది. ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండకపోవచ్చు. ప్రైవేటీకరణలో భాగంగా జరుగుతున్న లీజు ఒప్పందాలతో భవిష్యత్తులో ఆర్‌టిసి మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. దానిపై ఆధారపడ్డ వేలమంది కార్మికుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకుంటోంది. ఆస్తుల అమ్మకమే తొలి ప్రాధాన్యతగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం.. అనుసరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది.

గ్రాస్ కాస్ట్ కంట్రాక్టు (జిసిసి) పేరుతో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ, ఛార్జింగ్ మౌలిక వసతుల కల్పన కోసం ప్రైవేట్ ఏజెన్సీలకు కేటాయిస్తున్న ఆర్‌టిసి డిపోలకు చెందిన స్థలాల మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉంది. విద్యాధరపురం, గుంటూరు-2, నెల్లూరు-2, తిరుపతిలోని మంగళం డిపోలు పూర్తిగా పినాకిల్ మొబిలిటీ సంస్థకు అప్పగించారు. విజయవాడ (విద్యాధరపురం డిపో)లో సుమారు 100 ఇ-బస్సుల నిర్వహణ కోసం రూ.18 కోట్లతో సివిల్, ఎలక్ట్రికల్ పనులు (ఛార్జింగ్ పాయింట్లు) చేపట్టారు. దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్నాయి. దీంతోపాటు విశాఖపట్నం (గాజువాక డిపో), అనంతపురం వంటి ప్రాంతాల్లో విలువైన ఆర్‌టిసి భూములనూ ఇ-బస్సుల ఛార్జింగ్, షెడ్ల కోసం కేటాయించేందుకు సిద్ధం చేశారు. ప్రస్తుతం ఆర్‌టిసి బస్ డిపోలు పూర్తిగా నగరం మధ్యలో విలువైన ప్రాంతాల్లో ఉన్నాయి. ఒక్కో డిపో విస్తీర్ణం సగటున మూడెకరాల నుండి పదెకరాల వరకూ ఉంది. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం చూస్తే.. విజయవాడ, వైజాగ్, గుంటూరు వంటి నగరాల్లో ఎకరా విలువ రూ.20 కోట్ల నుంచి రూ.50 కోట్ల పైమాటే (ప్రాంతాన్ని బట్టి). ఈ లెక్కన ఒక్కో డిపో భూమి బహిరంగ మార్కెట్ విలువ రూ.100 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు ఉంటుంది. కమర్షియల్ లీజు లెక్కన చూస్తే, ఇంతటి భారీ స్థలాలకు నెలకు వచ్చే అద్దె రూ.లక్షల్లోనే ఉంటుంది. జిసిసి ఒప్పందం ప్రకారం.. ప్రైవేట్ ఆపరేటర్లకు ఈ స్థలాలను ఉచితంగా లేదా నామమాత్రపు లీజు రేట్లకు కేటాయించాలి. దీనికోసం ఒప్పందంలోనే ప్రైవేటు ఏజెన్సీలు బస్సులు కొనుగోలు చేసి ఆర్‌టిసి కోసం నడుపుతారు అనే పదాన్ని చేర్చారు.

తీవ్రంగా నష్టపోతున్న ఆర్‌టిసి

ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వాలనుకున్న ఆర్‌టిసి డిపోలను అదే సంస్థ కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మల్టీప్లెక్స్‌లు లేదా పెట్రోల్ బంకుల లాంటి ఇతర వాణిజ్య అవసరాలకు వాడుకుంటే సంస్థకు శాశ్వత ఆదాయం వచ్చేది. కానీ ప్రైవేట్ ఆపరేటర్లకు ఇవ్వడం వల్ల ఆ ఆదాయాన్ని సంస్థ పూర్తిగా కోల్పోతుంది.

ప్రజల సొమ్ముతో వసతుల కల్పన

కేంద్ర ప్రభుత్వ పిఎం ఇ-బస్ సేవా వంటి పథకాల కింద వస్తున్న సబ్సిడీ నిధులు (రాష్ట్రంలో దాదాపు రూ.89.9 కోట్ల ప్రాజెక్టు వ్యయంలో రూ.79.9 కోట్లు కేంద్రం మంజూరు చేసింది) డిపోల విద్యుద్దీకరణకు వాడుతున్నారు. ప్రభుత్వ నిధులతో, ఆర్‌టిసి స్థలంలో నిర్మించే ఈ అత్యాధునిక మౌలిక వసతులను ప్రైవేట్ ఆపరేటర్లు తమ బస్సుల నిర్వహణకు ఉచితంగా వాడుకోవడంపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పైగా లీజు కాలాన్ని 12 ఏళ్లుగా పేర్కొన్నారు. అంతకాలం పాటు ఆర్‌టిసి తన సొంత స్థలాలపై పూర్తి నియంత్రణను కోల్పోతుంది. తరువాత లీజు పొడిగించుకున్నా లేదా సంస్థ మారినా లీజు మాత్రం మరో 12 ఏళ్లు లేదా 33 ఏళ్లు కొనసాగుతుంది.

తగ్గిన విదేశీ మారకం నిల్వలు

ముంబయి: భారత విదేశీ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. జూన్ 5తో ముగిసిన వారానికిగానూ దేశ ఫారెక్స్ నిల్వలు 711 మిలియన్ డాలర్లు తగ్గి 681.610 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. అంతకుముందు వారంలో నిల్వలు 938 మిలియన్ డాలర్లు పెరిగి 682.321 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. తాజా వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు భారీగా క్షీణించడమే నిల్వల తగ్గుదలకు కారణమని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. విదేశీ కరెన్సీ ఆస్తులు జూన్ 5తో ముగిసిన వారంలో ఏకంగా 2.704 బిలియన్ డాలర్లు తగ్గి 543.444 బిలియన్ డాలర్లకు పడిపోయాయి.

HDFC BANK We understand your world

నమోదిత కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబై-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-తింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబై-400042 వద్ద ఉన్న రిజిస్టర్డ్ పోస్ట్ పోలియో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ కు ప్రతిజ్ఞ చేయబడిన సెక్యూరిటీల అమ్మకానికి అమ్మకపు సమాచారం మరియు నోటీసు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంకు") యొక్క దిగువ పేర్కొన్న, రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.

అంగీకరించిన రుణాలు/సౌకర్యాల నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు నిరంతరం డిఫాల్ట్ అయితే, ఈ క్రింది రుణ ఖాతాలను ఎన్‌పిఎ (నిరర్థక ఆస్తి)గా వర్గీకరిస్తారు. ఈ రుణగ్రహీతలకు బ్యాంక్ రుణ రీకాల్ నోటీసు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీన తుది అమ్మకపు నోటీసుతో సహా, బ్యాంక్ ప్రతిజ్ఞను అమలు చేసి, దిగువ ఖాతాలలో ఉన్న మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది, అలా చేయకపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండానే తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి బ్యాంకుకు స్వేచ్ఛ ఉంటుంది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ బప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లడ్జిగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి 20 జూన్, 2026న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించాలని/డిస్పోస్ చేయాలని నిర్ణయించింది. ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872 యొక్క సెక్షన్ 176 మొత్తంలో అమ్మకం నోటీసుగా పరిగణించమని రుణగ్రహీతలకు ఇక్కడ తెలియజేయడమైనది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర. సం.	లోన్ ఖాతా నెం.	రుణగ్రహీతల పేరు	10 జూన్ 2026 నాటికి బకాయి మొత్తం	విక్రయ నోటీసు తేదీ
1	XXXXXXXXXX7946	చిరంజీవి లాల్ అగర్వాల్	19,64,725.68	11-06-2026
2	XXXXXXXXXX3598	త్రినాథ్ సిగడమ్	10,07,561.13	11-06-2026
3	XXXXXXXXXX9265	టి గుణ ప్రసాద్	2,51,282.85	11-06-2026
4	XXXXXXXXXX6693	మంచా హరి కృష్ణ	15,13,541.00	11-06-2026
5	XXXXXXXXXX3943	శేఖర్ గుండాల	3,40,365.67	11-06-2026
6	XXXXXXXXXX4401	ఎస్ శ్రీధర్	10,01,467.82	11-06-2026
7	XXXXXXXXXX7829	అనంతు రామకృష్ణ	7,96,380.95	11-06-2026
8	XXXXXXXXXX5782	రవీంద్ర నూకపరపు	2,75,571.66	11-06-2026
9	XXXXXXXXXX6912	పసుపర్తి రవి కృష్ణరాజు	10,01,522.82	11-06-2026
10	XXXXXXXXXX4619	బొమ్మిడి విజయ్ కుమార్	76,378.96	12-06-2026

తేదీ: 13.06.2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

ఫెడరల్ బ్యాంక్

జోనల్ కార్యాలయం: 2వ అంతస్తు, హోస్కియన్ కాంప్లెక్స్, నం.9, St మార్క్స్ రోడ్, బెంగళూరు-560001
ఫోన్: 080-22074610/604/613/624/625, ఇ-మెయిల్: bgrr-cpc@federalbank.co.in

సవరణ ప్రకటన

'ప్రజాశక్తి'లో **12-06-2026**న ప్రచురితమైన బంగారు రుణ వేలం ప్రకటనకు సంబంధించి, ఈ క్రింది రుణ ఖాతాలు పొరపాటున శ్రీకాకుళం శాఖ పరిధిలో పేర్కొనబడ్డాయని తెలియజేయడమైనది.
వీటిని శ్రీకాకుళం శాఖకు బదులుగా **విజయవాడ** శాఖ పరిధికి చెందినవిగా పరిగణించవలసిందిగా కోరడమైనది.
బ్రాంచ్: విజయవాడ, డోర్ నెం.29-7-50, గ్రౌండ్ ఫ్లోర్, రామకృష్ణ టవర్స్, ప్రకాశం రోడ్, సూర్యారావుపేట, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520002. ఫోన్ నెం.91-866-2436163

విఫలమైన రుణఖాతాల వివరాలు

క్ర.సం	ఖాతా పేరు	రుణ ఖాతా నం.	బకాయి మొత్తం	జ్యూవెలరీ/నాణేముల సంఖ్య	స్థూల బరువు గ్రా॥లలో
1	తోట భరత్	11526500019220	19,32,414.00	9	233.14
2	అల్లంశెట్టి శ్రీకాంత్	11526400123700	9,17,792.00	10	105.1
3	మున్నంగి నవీన్ రెడ్డి	11526500019204	21,61,942.00	13	242.8

వేలం ప్రకటనలోని ఇతర నిబంధనలు మరియు షరతులలో ఎటువంటి మార్పు లేదు.
మీకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము.

తేది: 13.06.2026, ప్రదేశం: బెంగళూరు — వైస్-ప్రెసిడెంట్ & జోనల్ హెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
సిఐఎన్ : L65110TN2014PLC097792, నమోదిత కార్యాలయం : కెఆర్‌ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చేటపేట్, చెన్నై-600031. టెలి : +91 44 4564 4000, ఫ్యాక్స్ : +91 44 4564 4022

అనుబంధం - IV [(రూల్ 8(1)] స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది : **25.09.2025** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. మెసర్స్. సూర్య ఎగ్ ట్రేడర్స్ 2. అనుమంచిపల్లి వెంకట సురేష్ 3. అనుమంచిపల్లి సూర్య కుమారి,** లను నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ. 35,54,466.00/- (ముప్పై ఐదు లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల అరవై రూపాయలు మాత్రమే) 14.08.2025** నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **02 జూన్, 2026**న **భౌతిక స్వాధీనం** చేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు మొత్తం **రూ. 35,54,466.00/- (ముప్పై ఐదు లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించి జరుపవలెను.

రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ ఆంధ్రప్రదేశ్-534211 పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం ఎస్ఆర్ఓ పరిధిలోని తణుకు గ్రామం మరియు మండలం, ఆర్.ఎస్. నం. 29, పాత డి.నం. 12-405, కొత్త డి.నం. 12-54-1, ఎల్‌జిజిఐ నం. 55లో ఉన్న 71 చదరపు గజాల విస్తీర్ణం గల పడమర వైపు స్థలం (డాక్యుమెంట్ నం. 6210/2005 ప్రకారం స్థిరాస్తి); దీని సరిహద్దులు: తూర్పు: భవనానికి ఆనుకుని ఉన్న కార్యనిర్వాహకుని స్థలం 1 1/2అడుగులు), దక్షిణం: మున్సిపాలిటీ రోడ్డు - 30 అడుగులు, పడమర: మున్సిపాలిటీ రోడ్డు -30 అడుగులు, ఉత్తరం: వసబత్తుల కుమారి స్వామి స్థలం -16 అడుగులు; సమస్త సౌలభ్య హక్కులతో సహా.

తేది : 02-06-2026 — అధీకృత అధికారి
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ — ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస ్ట లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
రుణ ఖాతా నం : 10094943190

తాడిపత్రిలో ఉద్రిక్తత

- వైసిపి, టిడిపి పోటాపోటీ నిరసనలు
- మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అరెస్టు
- పోలీసు స్టేషన్ వద్ద ప్రభాకర్‌రెడ్డి నిరసన

పెద్దారెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

జాశక్తి-తాడిపత్రి

అనంతపురం జిల్లా తాడిపత్రిలో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. ఒకే రోజు వైసిపి, టిడిపి పోటాపోటీగా కార్యక్రమాలకు పిలుపు ఇవ్వడంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరుతో వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీకి పిలుపునిచ్చారు. ఇదే సమయంలో 'సుపరిపాలనకు రెండేళ్లు' విజయోత్సవం పేరుతో మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి బైక్ ర్యాలీకి పిలుపునిచ్చారు. ఇద్దరు ముఖ్య నాయకుల కార్యక్రమాలు ఒకేరోజు నిర్వహిస్తుండడంతో పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ క్రమంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ర్యాలీకి అనుమతి ఇవ్వలేదు. పోలీసులు అనుమతి ఇవ్వకున్నా ర్యాలీ చేసి తీరుతామంటూ వైసిపి నేతలు ప్రకటించడంతో పోలీసులు పెద్ద సంఖ్యలో పెద్దారెడ్డి ఇంటి వద్దకు చేరుకుని ఆయన్ను నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో పోలీసులు, పెద్దారెడ్డికి మధ్య వాదోపవాదాలు జరిగాయి. పరిస్థితి అదుపుతప్పేలా ఉండడంతో పోలీసులు బలవంతంగా పెద్దారెడ్డిని అరెస్టు చేసి అనంతపురం తరలించారు. ఇదే సమయంలో సామాజిక మాధ్యమాల్లో టిడిపి కౌన్సిలర్లను దూషించిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి పట్టణ పోలీసు స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. టిడిపి కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసు స్టేషన్ వద్ద మంచం వేసుకుని నిరసన కొనసాగించారు. పోలీసులు స్పందించకపోవడంతో సాయంకాలం అక్కడే స్నానం చేశారు. పోలీసుల తీరు మారే వరకూ నిరసన కొనసాగిస్తానని స్టేషన్ వద్ద బైఠాయించారు. అయితే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఎస్‌పి కార్యాలయం వద్ద వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాము తాడిపత్రిలో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులకు వైసిపి శ్రేణులు స్పష్టం చేశారు.

ఫారం జి

తెలంగాణ వద్ద రిఫైన్డ్ వీట్ ఫ్లోర్, సెమోలీన, హోల్ వీట్ ఆటా అండ్ బ్రాన్ యొక్క తయారీ మరియు ప్యాకింగ్‌లో పని చేస్తున్న మెసర్స్.మహర పుష్ప అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రిసొల్యూషన్ ప్లాన్ సమర్పణ కొరకు ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం

(ఇన్సాల్వెన్సీ అండ్ బాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016 యొక్క 36ఎ లోని సబ్ రెగ్యులేషన్ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ రుణగ్రస్తుని పేరుతో పాటు పాన్/ సిఐఎన్/ఎల్ఎల్‌పి నం.	మహర పుష్ప అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U15400KA2015PTC082028 PAN: AAICP2898N
2.	నమోదిత కార్యాలయం చిరునామా	కోషల్ నివాస్, నం.55/ఇ, 15వ మెయిన్ రోడ్డు, విద్యానగర్, బెంగళూరు-560040
3.	వెబ్‌సైట్ యొక్క యుఆర్ఎల్	సిడి యొక్క వెబ్‌సైట్ లేదు
4.	స్థిర ఆస్తులలో ఎక్కువ భాగం ఉన్న ప్రదేశం యొక్క వివరాలు	ప్లాంట్ లొకేషన్ : చిన్నయెల్కివెర్ల, కొండుర్, రంగారెడ్డి, తెలంగాణ-509207.
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల స్థాపిత సామర్థ్యం	600 MT per day
6.	గత ఆర్థిక సంవత్సరంలో అమ్ముడైన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం మరియు విలువ	FY 2022-23 - Rs. 116.42 crs. (Audited) FY 2023-24 - Rs. 57.69 crs. (Audited) ప్రస్తుతం ఆ యూనిట్ పనిచేయడం లేదు
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	4 దివాలా ప్రక్రియ ప్రారంభ తేది నాటికి
8.	చివరిగా అందుబాటులో ఉన్న రెండు సంవత్సరాల ఆర్థిక నివేదికలు (షెడ్యూల్‌తో సహా) తో పాటు మరిన్ని వివరాలు, రుణదాతల జాబితాలు యుఆర్ఎల్ వద్ద అందుబాటులో ఉన్నాయి :	ఆసక్తి వ్యక్తీకరణకు సంబంధించిన సమగ్ర ఆహ్వాన పత్రాన్ని (ప్రక్రియ పత్రం) ఇ మెయిల్ : email at mahara.cirp@gmail.com కు పంపడం ద్వారా పొందవచ్చు.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2) (హెచ్) క్రింద పరిష్కార దరఖాస్తుదారులకు అర్హత యుఆర్ఎల్‌లో అందుబాటులో ఉంది :	వెబ్‌సైట్ www.ibbi.gov.in వద్ద అందుబాటులో ఉంది లేదా ఇ మెయిల్ mahara.cirp@gmail.com కు పంపడం ద్వారా కూడా పొందవచ్చు.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేది	అసలు చివరి తేది : 18.05.2026 అంచనా చివరి తేది : 28.06.2026
11.	భావి రిసొల్యూషన్ దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేది	ఇఒఐ రసీదు చివరి తేది నుండి 10 రోజులలోపు లేదా 08.07.2026 (ఏది ముందైతే అది)
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరాలు సమర్పించడానికి చివరి తేది	13.07.2026 లేదా సంభావ్య పరిష్కార దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ చేసిన తేది నుండి 5 రోజులు (వీటిలో ఏది ముందైతే అది).
13.	భావి రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	23.07.2026 లేదా సంభావ్య పరిష్కార దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితాపై అభ్యంతరాలను సమర్పించడానికి గడువు తేది నుండి 10 రోజులు (వీటిలో ఏది ముందైతే అది).
14.	సమాచార మెమోరాండం జారీ చేసిన తేది, మూల్యాంకన మాతృక మరియు పరిష్కార అభ్యర్థన కాబోయే పరిష్కార దరఖాస్తుదారులకు ప్రణాళికలు	28.07.2026 లేదా సంభావ్య పరిష్కార దరఖాస్తుదారుల తుది జాబితా జారీ చేసిన తేది నుండి 5 రోజులు (వీటిలో ఏది ముందైతే అది).
15.	పరిష్కార ప్రణాళికలను సమర్పించడానికి చివరి తేది	27.08.2026 లేదా సంభావ్య పరిష్కార దరఖాస్తుదారులకు సమాచార పత్రం, మూల్యాంకన మాత్రిక మరియు ఆర్ఎఫ్ఆర్ఎ జారీ చేసిన తేది నుండి 30 రోజులు (వీటిలో ఏది ముందైతే అది).
16.	ఇఒఐ సమర్పించడానికి ఇ మెయిల్ ఐడి ప్రక్రియ	mahara.cirp@gmail.com
17.	ఎమ్ఎస్ఎమ్ఇ గా రిజిస్ట్రేషన్ స్థితి కార్పొరేట్ రుణగ్రహీత వివరాలు	UDYAM-TS-09-0051937 date 30.12.2022

తేది : 13.06.2026
ప్రదేశం : హైదరాబాద్
సం/-
రాజేష్ చిల్లాలె, రిసొల్యూషన్ ప్రొఫెషనల్
మహర పుష్ప అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
AFA valid upto 31.12.2026.
బి-725, వెస్ట్రన్ ప్లాజా, ఓయు కాలనీ, హెచ్ఎస్ దర్గా, ఓయు కాలనీ, హైదరాబాద్-500008.

గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ GRIHUM HOUSING FINANCE

రిజిష్టర్డు ఆఫీసు: 6వ అంతస్తు, బి-బిల్డింగ్, గంగా ట్రూనో, లోహెగాన్, పూణే, మహారాష్ట్ర-411014.

డిమాండ్ నోటీసు సర్ఫేసి చట్టం 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం

దిగువ పేర్కొన్న రుణగ్రహీతల